క్లుప్తంగా

ఏడుగురికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ, బుధవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో ఏడుగురిని అదుపులోకి తీసుకొని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

పుస్తకాల పంపిణీ

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని కేరూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం డీఎస్‌ఆర్ విజన్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో టీఎస్‌ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, గ్లాసులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు శ్రావణ్, శ్రీకాంత్, రమేశ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరీ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు ప్రభాకర్, యువజన నాయకులు బురగళ్ల కుమార్, సూర్యకుమార్, రమేశ్ పాల్గొన్నారు.

మట్టి అక్రమ తరలింపు

వట్‌పల్లి(అందోల్): జోగిపేటలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. మట్టి తరలింపుపై ట్రాక్టర్ల డ్రైవర్లను ప్రశ్నించగా వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో తహశీల్దార్ అంటోనికి ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించి జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో ట్రాక్టర్‌లను అప్పగించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల నెరడిగుంటలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న విషయం తెలుసుకొని అధికారులు అక్కడికి చేరుకొని 3 ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.30వేల వరకు జరిమానాలను విధించినట్లు తెలిపారు. మట్టిని అక్రమంగా తరలింపుపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాక్టర్లను అడ్డుకున్నవారిలో జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం, మున్సిపల్ కౌన్సిలర్ చందర్, మాజీ వార్డు మెంబర్ ఉల్వాల వెంకటేశం ఉన్నారు.

నరోత్తంకు సన్మానం



నరోత్తంను సన్మానిస్తున్న పాస్టర్లు

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తంను జహీరాబాద్ నియోజకవర్గంలోని పాస్టర్లు గురువారం మెథడిస్టు చర్చి సూపరింటిండెంట్ డీఎస్ జాన్‌వెస్లీ, సెక్రటరీ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్లు ఇజ్రాయిల్, అబ్రహం, రాజు, సుందర్‌రాజ్, విజయచంద్ర, సామెల్, దిలీప్ పాల్గొన్నారు. అనంతరం నరోత్తం మాట్లాడుతూ పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

నాపై వివక్ష తగదు

అమీన్‌పూర్ వైస్‌చైర్మన్ అసంతృప్తి



నర్సింహగౌడ్

పటాన్‌చెరు: తనను బీఆర్‌ఎస్ నుంచి బయటికి వెళ్లగొట్టాలని కొందరు కుట్రలు చేస్తున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నర్సింహగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ చైర్మన్ పాండురంగారెడ్డి పేరు ప్రస్తావించకుండా తీవ్ర విమర్శలు చేశారు. తాను వైస్‌చైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటివరకు అనేక అవమానాలను ఎదుర్కొంటున్నానని వాపోయారు. బుధవారం తన వార్డు పరిధిలో తనకు సమాచారం లేకుండా హరితహారం మొక్కలు పంపిణీ చేశారన్నారు. ప్రోటోకాల్ నిబంధనలను విస్మరించడం తగదన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మీద ఉన్న అభిమానంతోనే తనపై చూపుతున్న వివక్షను సర్దుకొని ముందుకు సాగుతున్నానని స్పష్టం చేశారు. అయినప్పటికీ పార్టీని విడిచిపెట్టాలనే ఆలోచన కూడా వస్తుందని వాపోయారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు

సంగారెడ్డి టౌన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. గురువారం సంగారెడ్డిలోని మహిళా వికాస కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళా వికాస కేంద్రం మేనేజర్ సుగుణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

ఎమ్మెల్యే మాణిక్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇస్తున్న హామీలను నమ్మొద్దని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వృద్ధులు, వికలాంగులను సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ డబ్బులు పెంచగా తాము కూడా రూ.5వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ నాయకులు హామీలు ఇస్తుండటం విచారకరమన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీఎస్‌ఐడీసీ చైర్మన్ తన్వీర్, ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, మాజీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రవికిరణ్, సర్పంచ్ నర్సింహులు, నాయకులు విఠల్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ఆనంద్, సంపత్‌కుమార్, భిక్షుపటేల్, మాణయ్య పాల్గొన్నారు.

అంత్యక్రియలకు హాజరు..

న్యాల్‌కల్(జహీరాబాద్): స్థానిక యువ నాయకుడు ప్రవీణ్‌కుమార్ తండ్రి అంజయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు గురువారం మృతుడి స్వగ్రామమైన న్యాల్‌కల్‌కు చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్



ముర్షత్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న చింతా ప్రభాకర్, నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరికీ లబ్ధి చేకూరేవిధంగా కృషి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణ పరిధిలోని హట్కర్‌పేట చౌడేశ్వర మందిరం , ముర్షత్ దర్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అనంతరం 8, 10, 25, వార్డుల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం వేర్వేరుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి చింతా ప్రభాకర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు సతాని లలిత, విశ్వనాథం, కోఆప్షన్‌మెంబర్ అంజయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు, దర్గా కమిటీ అధ్యక్షుడు రఫీ, సభ్యులు అక్బర్, ముబిన్, సమీ, ఖలీమ్‌పటేల్, ఖలీమ్, వసీమ్ పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి అరెస్టుపై నిరసన

జిన్నారం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇందిరాపార్క్ వద్ద ఉపవాసదీక్ష చేస్తుండగా పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్‌కృష్ణారెడ్డి అన్నారు. కిషన్‌రెడ్డి అరెస్టును వ్యతిరేకిస్తూ గురువారం బొల్లారం మున్సిపల్ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్‌యాదవ్, సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్, మహిళా అధ్యక్షురాలు సరితారెడ్డి పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మనూరు: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూరు(నారాయణఖేడ్): సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 32మంది ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ మోతిబాయి, జెడ్పీటీసీ రాథోడ్‌రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నందుపాటిల్, కరస్‌గుత్తి సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, శేరికారి రమేశ్, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, నాగొశెట్టి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

కంగ్టి(నారాయణఖేడ్): సీఎం సహాయనిధి పథకం పేదలకు భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిద్ధంగిర్గాకు చెందిన లక్ష్మీపాటిల్‌కు రూ.52వేలు, సర్దార్‌తండాకు చెందిన సంగీతబాయికి రూ.39,500 విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిమ్నిబాయి, రాజేందర్, నందు పాటిల్ పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

నారాయణఖేడ్: పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాద్వెట్‌పల్లికి చెందిన రుక్కమ్మకు రూ.లక్ష, టింకటికి చెందిన సంగయ్యకు 60వేలు, గోపని వెంకటాపూర్‌కు చెందిన భూమాగౌడ్‌కు 45వేలు విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. అదేవిధంగా రైతుబీమా ద్వారా బద్దారానికి చెందిన సాయవ్వకు 5లక్షలు మంజూరు కాగా సంబంధిత చెక్కులను గురువారం ఖేడ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పెద్దశంకరంపేట ఎంపీపీ జగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ అధ్యక్షులు మురళీపంతులు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సువర్ణఅంజయ్య, నాయకులు రమేష్‌చౌహాన్, నవాబ్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యటించి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఘనంగా హిందీ దివస్



నారాయణఖేడ్: హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులు గీసిన భారతదేశ పటం

నారాయణఖేడ్: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశ చిత్రపటం చుట్టూ దీపాలను వెలిగించి హిందీ దివస్ అక్షరాలను రాశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జూకల్ శివారులోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు.

తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

కంగ్టి(నారాయణఖేడ్): తడ్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహీమోద్దీన్, ఉపాధ్యాయులు మహేష్, నరేందర్ పాల్గొన్నారు.

శ్రీవాణి విద్యాలయంలో..

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లోని శ్రీవాణి విద్యాలయంలో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

హిందీ భాషపై పట్టు సాధించాలి

రాయికోడ్(అందోల్): జాతీయ భాష హిందీపై విద్యార్థులు పట్టు సాధించాలని రాధాకృష్ణ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ పాండు అన్నారు. పాఠశాలలో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ భాష విశిష్టతను వివరించారు. అనంతరం హిందీ బోధించే ఉపాధ్యాయులు అల్లావుద్దీన్, జ్యోతిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.



న్యాల్‌కల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



రాయికోడ్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కరస్పాండెంట్ పాండు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 9, 10, 12, 24వ వార్డుల్లో ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రతి కాలనీలో హరితహారం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్పనఉపేందర్‌రెడ్డి, బోయిని బాలమణిబాలరాజు, ప్రమోద్‌రెడ్డి, కొల్లూరి మల్లేష్, కవితాశ్రీనివాస్‌రెడ్డి, యూసుఫ్ కోఆప్షన్ సభ్యులు యునుస్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దాస్‌యాదవ్, శేఖర్, చౌటకూరి మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎంఈఓ అంజయ్య

సదాశివపేట(సంగారెడ్డి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ దండు అంజయ్య అన్నారు. పట్టణంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్కూల్ ఫెడరేషన్ క్రీడాపోటీలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అండర్ 14 అండర్ 17 బాలబాలికలకు ప్రత్యేకంగా క్రీడాపోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన టీంలను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. క్రీడల్లో గెలుపొందిన టీంలకు ఈ నెల 16న బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ రాబర్ట్, మండల పరిధిలోని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఖేడ్'లో 10 వాహనాలు సీజ్

నారాయణఖేడ్: పట్టణ శివారులోని కరస్‌గుత్తి సమీపంలో గురువారం రవాణాశాఖ జహీరాబాద్ ఎంవీఐ లావణ్య, ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు నర్సింహులు, పీఆర్వో పాండు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. కరస్‌గుత్తి, మనూరులలో రాకపోకలు సాగిస్తున్న ప్రైవేట్ ఆటోలు, జీపులు, లారీలు తదితర 25 వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన గుర్తింపు పత్రాలు లేని 10 వాహనాలను సీజ్ చేసినట్లు డీఎం మల్లేశయ్య తెలిపారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



రాజేశ్వర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

సదాశివపేట(సంగారెడ్డి): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తాడేపల్లి పతంజలి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఘనస్వాగతం పలికి ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కళాశాల నుంచి బదిలీ అయిన రాజేశ్వర్‌ను ఘనంగా సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పద్మ, వినాయక కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కళాజాత ప్రదర్శన

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మల్గి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా వివరించారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబంధు, రైతుభీమా తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మారుతియాదవ్ కళాకారులు సునీల్, రమేష్, దుర్గేష్, నవీన్, శంకర్ పాల్గొన్నారు.

◆ నియామకం

నారాయణఖేడ్: జైగణేష్ భక్తి సమితి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా మండల పరిధిలోని ర్యాకల్‌కు చెందిన పిరమిడ్ పర్‌పెచ్యువల్ సొసైటీ ధ్యానం మాస్టారు వడ్ల విఠలాచారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జైగణేష్ భక్తి సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జైస్‌కుమార్ విఠలాచారికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఠలాచారి మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

◆ డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత

కంగ్టి(నారాయణఖేడ్): ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహారెడ్డి రోషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తడ్కల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 30 మందికి లెర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగారాం, సర్పంచ్ మనోహర్, మండల రైతు సమన్వయకర్త కోట ఆంజనేయులు, ఎంపీటీసీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు



జహీరాబాద్ టౌన్: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఆ సంఘం జిల్లా కన్వీనర్ అబ్రహం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఉల్లాస్, ఆగస్టీన్, సుకుమార్, మనోజ్, రజిని, సుకుమార్, చిన్న, రవికుమార్, సంపత్ కుమార్, బబ్లూ, వినయ్, మహేష్, బన్ని పాల్గొన్నారు.

◆ చంద్రబాబునాయుడును విడుదల చేయాలి

సదాశివపేట(సంగారెడ్డి): స్కిల్ స్కాంలో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును విడుదల చేయాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. గురువారం శంభులింగేశ్వర మందిరం అవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ స్కాంలో అరెస్టయిన చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంజీర రైతు సమాఖ్య నాయకులు తోట చంద్రశేఖర్, సంగ్‌శెట్టి, రవీందర్, మహేష్, సంగన్న, అంజన్న, శ్రీనివాస్, గాండ్ల రవీందర్, శివరాజ్ పాల్గొన్నారు.

◆ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎంపీ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు గురువారం సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండలాల బాధ్యులు తాహెర్ అలీ, మాణిక్‌రావు, మనీష్ పటేల్, సుభాష్‌రావు, బస్వరాజ్, భూమన్న, చందర్‌నాయక్, సీఐటీయూ నాయకులు మాణిక్యం, చిరంజీవి పాల్గొన్నారు.

సీడీపీఓ కార్యాలయం ముట్టడికి యత్నం

జహీరాబాద్ టౌన్: తమ డిమాండ్‌లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు గురువారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య ఆధ్వర్యంలో సీడీపీఓ కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

◆ గ్రామస్తుల ఆందోళన

పటాన్‌చెరు టౌన్: పట్టణ పరిధిలోని లక్డారం గ్రామస్తులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రహదారులపై వివిధ క్రషర్ల నుంచి టిప్పర్లు అధికలోడుతో ప్రయాణిస్తుండటంతో గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే క్రషర్ల నుంచి ఓవర్ లోడ్ వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

◆ ఉపాధి అవకాశాలు కల్పించాలి

నారాయణఖేడ్: నిరుద్యోగ సమస్య నిర్మూలనకు నారాయణఖేడ్ ప్రాంతంలో కర్మాగారాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని నారాయణఖేడ్‌కు చెందిన సామాజిక కార్యకర్త శేఖ్ మహబూబ్ డిమాండ్ చేశారు. ఖేడ్ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం కోసం పేదవాడి పోరాటం పేరిట ఆయన శాంతియుత పోరాటాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

◆ త్వరలో బాబారాందేవ్ రాక

పటాన్‌చెరు: యోగా గురువు బాబా రాందేవ్ త్వరలో పటాన్‌చెరులో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. హరిద్వార్‌లోని పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో గురువారం ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగా కేంద్రం వివరాలను ఆయనకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ బిక్షాటనతో నిరసన

సంగారెడ్డిటౌన్: సమగ్రశిక్షా అభియాన్ నిరవధిక దీక్షలో భాగంగా సంగారెడ్డిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మధురనేని శేషాద్రి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహిస్తూ బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్ఎస్సీ ఉద్యోగులను సమస్యలను పరిష్కరించేవరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో గీతాంజలి, సంగీత, దత్తు, శివ, విక్టర్, శ్రీనివాసరాజ్, రాజ్యలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

◆ గొల్ల, కురుమల అభివృద్ధికి కృషి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): గొల్ల, కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి గ్రామంలో సబ్సిడీపై మంజూరైన గొర్రెలను పంపిణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిశేఖర్, నాయకులు అంజన్న, గణేష్, సలవోద్దీన్ పాల్గొన్నారు.